కొలనూర్‌లో 'ప్రాజెక్ట్ ఐరన్ హెల్త్ చిల్డ్రన్'

ఓదెల, జూన్ 19: కొలనూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ప్రాజెక్ట్ ఐరన్ హెల్త్ చిల్డ్రన్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినులందరికీ హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. విద్యార్థులు దంతాలను శుభ్రంగా ఉంచుకో వడానికి పలు సూచనలు చేశారు. టూత్ బ్రష్‌లు, పేస్ట్‌లను అందించారు. డాక్టర్లు సాయిశృతి, విదీష, శ్రీహైందవి, హెచ్ఎం యేసుదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

కోల్‌సిటీ, జూన్ 19: భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఠాణా ఎస్ఐ కీచకుడిగా మారి మహిళా కానిస్టేబుల్‌ను చంపుతానని బెదిరించి లైంగికదాడికి పాల్పడడం సిగ్గు చేటని, అలాంటి పోలీస్ అధికారిని కేవలం విధుల నుంచి సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు డిమాండ్ చేశారు. సదరు ఎస్ఐపై అట్రాసిటీ కేసు, అత్యాచారం, బెదిరింపుల కేసు నమోదు చేయాల ని, ఒక మంత్రి పేరు వాడుకొని ఇన్ని అరాచాలకు పాల్ప డడం, ఇలాంటి అధికారులకు ప్రజాప్రతినిధులు వత్తాసు పలకడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

పరామర్శ

జూలపల్లి, జూన్ 19 : జూలపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు కొండ అనసూర్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందింది. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ మృతురాలి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రూ. 5 వేలు అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ నాయకులు పొలవేని సతీశ్, మేర శ్రీనివాస్, అంకూస్, మేర్గు రమేశ్, బైరి భూమయ్య, సంబారి ఆంజనేయులు, దీకొండ పోశాలు, దీకొండ ఆంజనేయులు, సత్యనారాయణ ఉన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

రామగిరి, జూన్ 19: సింగరేణి ఆర్జీ-3లో కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించే బేగంపేటకు చెందిన బోగ రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఆర్జీ-3 ఎస్ అండ్ పీసీ సిబ్బంది రూ.42వేలు, వివిధ కాంట్రాక్ట్ కంపెనీకి చెందిన తోటి సెక్యూరిటీ గార్డులు రూ.38వేలు బేగంపేట గ్రామంలో ఉంటున్న బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. రమేశ్‌తో చదువుకున్న నాటి సహ విద్యార్థులు రూ.18వేలు అందించి ఉదారతను చాటారు.

మల్లన్న ఆలయంలో భక్తుల రద్దీ

ఓదెల, జూన్ 19: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ నెలకొంది. జూలై రెండో ఆదివారం పెద్దపట్నం, బ్రహ్మోత్సవాలతో మల్లన్న జాతర ముగియనుంది. స్వామి దర్శనానికి భక్తులు తరలివచ్చారు.ఆలయ ఉద్యోగులు ఏర్పాట్లు చేశారు.

'పుర'పాలనలో మార్పు కనిపించాలి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లను అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

- మున్సిపాలిటీలో పారదర్శకంగా విధులు నిర్వహించాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, జూన్ 19: మంథని మున్సిపల్ పాలనలో మార్పు చూపించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని మున్సి పల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, పాలకవర్గంతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకవర్గ సమావేశంలో మంథని పురపాలక సంఘం చార్జ్‌డ్ ఖర్చు వివరాలు, మంథని పట్టణ అభివృద్ధి, టీయూఎఫ్ఐడీసీ నిధుల వినియోగంపై చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడారు.ప్రజలు ఆశించిన మార్పును చేసి చూపించాలన్నారు. దేశంలో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీస్‌లను ఇక్కడ అమలు చేయాలని, దీని కోసం స్టడీ టూర్ ఏర్పాటు చేయాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు.మున్సిపాలిటీలో అవసరం మేరకు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చే దిశగా మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. దీని ద్వారా విద్యుత్ సమస్యలు, నీటి సరఫరా, మురికి కాలువ సమస్య తదితర అంశాలపై ఫిర్యాదులు నమోదు చేసుకోవాలన్నారు. మంథని డంప్ యార్డుకు వెంటనే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి తరలించాలన్నారు. నిత్యం చెత్త తరలించాలని, పారిశుధ్య ఇన్‌స్పెక్టర్ రెగ్యులర్‌గా వార్డులు తనిఖీ చేయాలన్నారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ నుంచి ప్రత్యేకంగా రూ.38 కోట్లు కేటాయించిందన్నారు. దీనికి సంబంధించి పనుల ప్రతిపాదనలను వారంలోగా రూపొందించాలని, 15 రోజుల వ్యవధిలో క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. పట్టణం ప్రవేశ స్వాగత తోరణం, నూతన మున్సిపల్ కార్యాలయం, దవాఖాన, ఆర్డీవో, సమీకృత తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. మంథని పట్టణంలో వేర్వేరుగా వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు చేయనున్నట్ల తెలిపారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అనంతరం మంత్రి మంథని మున్సిపల్ వార్డుల వారీగా ఉన్న సమస్యల గురించి కౌన్సిలర్లను అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందుకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో న్యాక్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో హనుమానాయక్, మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి-పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మ రమేశ్, చొప్పకట్ల హనుమంతరావు, వీకే. రవి పాల్గొన్నారు.

మంత్రికి సన్మానం

అమెరికా పర్యటన ముగించుకొని రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకువచ్చిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని పలువురు మంత్రిని ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

ఉద్యమకారులకు నివాస స్థలాలు కేటాయించాలి..

తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం నివాస స్థలాలు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుకు తెలంగాణ ఉద్యమకారులు కోరుతూ బుధవారం వినతి పత్రం అందజేశారు. బుధవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా శాలువాతో సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా అధ్యక్షుడు గుండె ఐల య్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, మంథని డివిజన్ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, పెద్దపల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, కాశిపేట సాంబన్న, పల్లె రాజయ్య, గాజుల భూమయ్య, విజయకుమార్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి

ముత్తారం, జూన్ 19: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని పెద్దపల్లి ఎస్ఈ బొంకూరి సుదర్శ న్ అన్నారు. అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని సబ్‌స్టేషన్‌ను ఆయన అతనిఖీ చేశారు. విద్యుత్ సరఫరాపై అధికారుల తో సమీక్ష చేశారు. నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం సిబ్బంది హెడ్ క్వార్టర్‌లో ఉండాలని సూచించారు. సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఇక్కడ ఏఎఈ హనుమాన్ దాస్, సబ్‌ఇంజనీర్ రచన, లైన్‌మెన్ వెంకటేష్, లైన్ ఇన్స్పెక్టర్ పోచమల్లు పాల్గొన్నారు.

అధికారులకు అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ జూన్ 19 : సింగరేణిలో హెచ్ఈఎంఎం, సీహెచ్‌పీల పనితీరుపై రక్షణపై అధికారులకు డీఎంఎస్ (మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్ సుధీర్ గణపత్‌రావు బైసీరే అవగాహన కల్పించారు. ఎన్‌సీవైఏ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో ఆర్జీ-2 రీజియన్, బెల్లంపల్లి రీజియన్ అధికారులకు హెచ్ ఎంఎం, సీహెచ్‌పీల పనితీరు, రక్షణపై ఒక్కరోజు వర్కషాప్‌లో పాల్గొన్నారు. సంస్థలోని భారీ యంత్రాల పనితీరు, వాటిలోని లోటు పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని సరిచే యాలని సూచించారు. ముందుగా పవర్ ప్రజం టేషన్ ద్వారా ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో డీడీఎంఎస్ దిలీప్ కుమార్, జీఎం (రక్షణ) గురువయ్య, జీఎం బెల్లంపల్లి రవి ప్రసా ద్, జీఎం (రక్షణ) బీ. సంజీవరెడ్డి, జీఎం ఆర్జీ-1 చింతల శ్రీనివాస్, ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర్ రావు, జీఎం సేఫ్టి ఆర్జీ రీజియన్ కేహెచ్.గుప్తా, బీపీఏ జీఎం (సేఫ్టి) కే. రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం : కూలిన ఇండ్లు

మంథని : రావుల చెరువుకట్టలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం

కాల్వశ్రీరాంపూర్, జూన్19 : మండలంలో మంగళవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు భారీ నష్టం వాటిల్లింది. చిన్నరాత్పల్లిలో మ్యాదరి అశోక్ రేకుల షెడ్డు పూర్తిగా కూలి పోయింది.గంగారంలో రాచకొండ సదయ్య సెలూన్ షాప్ పై చెట్టు విరిగి పడడంతో షాపు కూలిపోయింది. షాపులో ఉన్న వస్తువులు పూర్తిగా ధ్వంసం కావడంతో సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. గంగారంలో రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగి పడడంతో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ తన సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. దీంతో రాకపోకలకు అంతరాయం తొలగిపోయింది.

నిలిచిన విద్యుత్ సరఫరా

మంథని, జూన్ 19: గాలి దుమారం మంథని డివిజన్‌లోని ఆయా మండలాల్లో బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి ఒక్కసారిగా బలంగా ఈదురు గాలులు వీచడంతో డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి పడడంతో పాటు విద్యుత్ స్థంభాలు సైతం నెలకొరిగాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉన్న వేప నేలకొరిగింది. బోయినిపేటలో సైతం భారీ వృక్షం నేలకొరగడంతో ప్రజలు కొంత మేర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు గ్రామాల్లోని వృక్షాలు నేలకొరిగి ప్రజలు ఇబ్బందులు పడ్డా రు. మంథని సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 20 విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయని మంథని విద్యుత్ శాఖ ఏడీఈ విజయగోపాల్ తెలిపారు. సబ్ డివిజన్‌లోని పరిధిలోని మంథని సెక్షన్‌లో 12, ఎక్లాస్‌పూర్‌లో-3, ముత్తారంలో-4, బేగంపేటలో-1 విద్యు త్ స్థంభం నేలకొరిగాయన్నారు. నేలకొరిగిన విద్యుత్ స్థంభాలను విద్యుత్ శాఖ పెద్దపల్లి ఎస్ఈ బొంకూరి సుదర్శన్ సందర్శించారన్నా రు. నేలకొరిగిన విద్యుత్ స్థంభాల తీయించి కొత్త స్థంభాలను ఏర్పాటు చేస్తూ మరమ్మత్తు పనులు చేస్తున్నారు.

అంధకారంలోకి రావుల చెరువుకట్ట

రావుల చెరువుకట్టలోని ఒక వీధిలోని కొద్ది కొద్ది దూరంలో రెండు స్తంభాలు నేల కూలాయి.బుధవారం సాయంత్రం విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులు నిర్వహించి విద్యుత్‌ను పునఃరుద్ధరించారు. కూచిరాజ్‌పల్లిలోని ఎస్సీ కాలనీలో సైతం విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కొన్ని గంటల పాటు చీకట్లోనే ఉన్నట్లు కాలనీ వాసులు వెల్లడించారు.

25న ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

రామగిరి, జూన్ 19: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుడు ఒకరోజు డ్యూటీకి రాకపోతే పెనాల్టీ పేరిట రూ.500 రికవరీ చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 25న ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు. ఓసీపీ-1,2లో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికుడు ఆరోగ్యం బాలేక కుటుంబ పరిస్థితి బాగా లేక ఒక్కరోజు డ్యూటీకి రాకపోతే రూ.500 కాంట్రాక్టర్ రికవరీ చేయడం దారుణమన్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌కు వేలాది రూపాయలు బిల్లులో యాజమాన్యం రికవరీ చేస్తుందన్నారు. చట్టాలను ఉల్లంఘించిన యాజమాన్యం సొంత చట్టాలు తీసుకవచ్చి కార్మికుల వేతనం నుంచి రికవరీ చేసే పద్ధతులకు ఉపసంహరించుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

CHANGE OF NAME
I, ERRABELLI SAMPATH RAO (New Name) Previously called A. SAMPATH RAO (Old Name) and R/o H.No. 1-107, Gandrapalli (Vill), Jammikunta (Mdl), Karimnagar Dist. - 505 475, T.S., India Solemnly declare.

సంపాదించుకోవచ్చు
★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311301

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కార్యాలయ ప్రతిష్ట పెంచేలా పని చేయండి

కోల్‌సిటీ, జూన్ 19: కార్యాలయ ప్రతిష్ట పెంచేలా సిబ్బంది జవాబుదారి తనంతో పని చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సూచించారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమయ పాలన పాటిస్తూ ప్రజాపాలన దరఖాస్తులు, వివిధ సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి వచ్చిన వారితో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ సేవలందించాలన్నారు. ఆస్తి పన్ను వసూళ్లు, నల్లా బిల్లుల వసూళ్లు పెంచాలన్నారు. పని స్థలాల్లో మహిళల రక్షణ కోసం మహిళా ఉద్యోగుల కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ఈ చిన్నారావు, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, సెక్రెటరీ రాజు, ఏసీపీ శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ మనోహర్, అకౌంట్ ఆఫీసర్ అర్చన, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ పాల్గొన్నారు.

రెండోరోజు ఈపీ ఆపరేటర్ ట్రైనీ డ్రైవింగ్ పరీక్షలు

రామగిరి, జూన్ 19: సింగరేణి ఈపీ ఆపరేటర్ ట్రైనీ ఉద్యోగ నియామకా లకు సంబంధించి అంతర్గత అభ్యర్థులకు స్థానిక రాణీరుద్రమదేవి స్టేడియం లో ఆర్జీ-2,3, ఏపీఏ ఏరియాల అభ్యర్థుల కోసం బుధవారం డ్రైవింగ్ నైపుణ్య పరీక్షలు కొనసాగాయి. బుధవారం 120 మంది అభ్యర్థులకు 111 మంది హాజరైనట్లు కమిటీ చైర్మన్ ఎస్‌వోటు జీఎం రఘుపతి తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు 30న రాత పరీక్షకు హాజరు కావల్సి ఉంటుం దన్నారు. గురువారం చివరి రోజు పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు.

అమ్మ చూపు సజీవం

కోల్‌సిటీ, జూన్ 19: ఆమె మరణించినా...ఆమె కళ్లు మాత్రం లోకాన్ని చూస్తున్నాయి. నేత్రదానంతో ఇద్దరు అంధులకు కుటుంబ సభ్యులు చూపును ప్రసాదించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి, ప్రముఖ మెజీషియన్ కళాకారుడు మేజిక్ హరి తల్లి లక్ష్మీకాంత (85) మంగళవారం రాత్రి మృతి చెందగా, ఆమె నేత్రాలను దానం చేయడానికి కుమారుడు మేజిక్ హరి, కిష్టయ్య, కుమార్తె సుగుణలకు కళాకారులు మేజిక్ రాజా, చంద్రపాల్‌లు అవగాహన కల్పించారు. ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ తమ తల్లి నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు రాగా, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించిన నేత్రాలను హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్‌కు తరలించారు. కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. నేత్రదాతకు నివాళులర్పించారు. ఫౌండేషన్ సభ్యులు లింగమూర్తి, నూక రమేశ్, కేఎస్ వాసు, జిల్లా అధ్యక్షురాలు వెల్లి కవిత అనంత రాములు, అన్నపూర్ణ, చంద్రశేఖర్, దేవి లక్ష్మీ నర్సయ్య, నేత్రదాత కుటుంబ సభ్యులు మేజిక్ హరి, సుమతి, సుమంత్, కృష్ణవేణి, యశ్వంత్, జీవన్, కృష్ణ, విజయలక్ష్మీ, సుగుణ, రాయలింగు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

పెద్దపల్లి టౌన్, జూన్ 19: రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నాయకుడు కల్లెపల్లి అశోక్ నాయకత్వం లో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. నూతన పీఆర్సీ ప్రకారం కనీస వేతన రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంత కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇక్కడ మున్సిపల్ అధ్యక్షుడు బొంకూరి సాగర్, కార్యదర్శి మహంకాళి స్వామి, నాయకులు కుక్క శంకర్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

జూలపల్లి, జూన్ 19 : కాచాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యం లో బుధవారం బీరప్ప కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వ హించారు. బుధవారం ఆలయం ఆవరణలో ఒగ్గు పూజారులు పట్నం వేశారు. భక్తులు తరలి వచ్చి దేవతామూర్తులను దర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మర్ రఘువీర్‌సింగ్ బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం సభ్యులు రఘువీర్‌సింగ్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ బంటు ఎల్లయ్య, నాయకులు కొమ్మ సతీశ్, దాడి కొమురయ్య, దాడి మల్లేశం, దాడి మురళి, మారం కొమురయ్య, మారం రాజయ్య, వేల్పుల పోశాలు, పుట్ట లక్ష్మణ్, ఆవుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

రక్తహీనత నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

పెద్దపల్లి, జూన్19: సికిల్ సెల్ అనీమియా (రక్తహీనత) నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్ అన్నారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ సంయుక్తంగా జిల్లా స్థాయి సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడారు. ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య విభాగం , రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సమన్వయంతో సికిల్ సెల్ మిషన్ 2047 నాటికి దేశాన్ని సికిల్ సెల్ అనీమియా నుండి విముక్తి చేయడానికి ఒక మిషన్ ప్రకటించిందనారు. ఇందులో అవగాహన కల్పించడం, ప్రభావిత గిరిజన ప్రాంతాల్లోని 0-40 ఏళ్లలోపు మొత్తం 7 కోట్ల మందికి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. వ్యాధి లక్షణాలను వివరించారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డీ జనార్దన్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలో గల గిరిజన నివాసాలలో గల కుంటుంబాలకు జూన్ 20 నుంచి జూలై 7 వరకు వరకు అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్యాయం

పెద్దపల్లి టౌన్, జూన్ 19: కాట్నపల్లి రైస్ మిల్లులో ఆరేళ్ల బాలిక మృతి చెందిన ఘటనలో బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఇప్పటికీ పరామర్శించక పోవడం సిగ్గుచేటని బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బూర్ల లక్ష్మీనారాయణ విమర్శించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వారు మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్యాయం జరుగుతున్నదన్నారు. హత్యకు గురైన బాలిక కుటుంబానికి పరిహారం రూ. 5లక్షలు ఇవ్వాలని బీఎంఎస్ డిమాండ్ చేస్తే దిగి వచ్చిన రైస్ మిల్లు యాజమాన్యం ఓప్పుకుంటే. ఘటన జరిగిన మూడు రోజులకు మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు సంఘటన స్థలానికి వచ్చి బాలిక కుటుంబానికి కేవలం రూ. 2. 50 లక్షలు మాత్రమే పరిహారం ఇవ్వడం సరికాదన్నారు. రైస్‌మిల్లు ఏరియాల్లో కార్మికులకు కనీస వసతులు కల్పించకుండా, కార్మిక శాఖ అధికారులతో కుమ్మక్కై అవిహితులకు కేటాయించే గృహలను ఏర్పాటు చేయడం లేదన్నారు. ఇప్పటికైనాకార్మిక శాఖ ఉన్నతాధికారులు స్పందించి రైస్‌మిల్ ప్రాంతంలోనే కార్మికులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి వివరాలు లేకుండా రైస్‌మిల్‌ల్లోకి ఎవ్వరినీ అనుమతించరాదన్నారు. అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి పరిహారంగా రూ. 20 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు. ఇక్కడ నాయకులు బంక రాకేశ్, గీట్ల శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నరు.

ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు నివాళి

పెద్దపల్లి టౌన్, జూన్ 19: శివాజీ మహారాజ్ పట్టాభిషేకం చేసి 350 యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నివాళులర్పించారు. పట్టణంలోని సిరి ఫంక్షన్ హాలులో శివాజీ చిత్ర పటానికి అధ్యక్షుడు శివంగారి సతీశ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి భారతీయుడు శివాజీ మహారాజ్ శౌర్యప్రతాపాన్ని పునికి పుచ్చుకొని జీవనం సాగించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎనిమియా వ్యాదిపై అవగాన ర్యాలీ

ర్యాలీ తీస్తున్న వైద్యులు, సిబ్బంది

ధర్మారం, జూన్ 19: నంది మేడారం పీహెచ్‌సీ డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో సికిల్‌సెల్ ఎనిమియా వ్యాధిపై బుధవారం అవగాన ర్యాలీ నిర్వహించారు. వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఎనీమియా వ్యాది జన్యూ కారకమైనది, దీని వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి చేసే జన్యువులు లోప భూయిష్టంగా మారి శరీరంలోని కొన్ని అవయవాలకు నష్టం జరుగుతుందన్నారు. వ్యాధి లక్షణాలను వివరించారు. ఆయూష్ డాక్టర్ అమర్నాథ్, పల్లే దవాఖాణ డాక్టర్ గౌతమ్, సిబ్బంది విజయలలిత, జయ, జీవరాణి, దామోదర్, ర